విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

మిర్చి రైతులను ఆదుకుంటాం

- మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు
- కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో మిర్చి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేయాలని రైతులు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కరించిన అర్జీలను అప్లోడ్ చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పరిష్కరించిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందారలేదని విషయాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వానికి ఫీడ్ బాక్ రూపంలో ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న మిస్సింగ్ ఎంప్లాయ్ డేటాలో ఉద్యోగుల వారి కుటుంబాల వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలులో వచ్చిన అర్జీలు అన్నిటిని కూడా పంచాయతీ కార్యదర్శి లాగిన్‌లో చెక్ చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలు తమకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించ వలసిందిగా కోరుచు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి రిటైర్ ఉద్యోగుల సమస్యలపై నివేదికను ఇస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అర్జీ ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రెవెన్యూ అధికారులకు భూములు పరిశీలించవలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. 8 మందివిభిన్న ప్రతి భావంతులకు రూ.35 వేల విలువైన ల్యాప్ టాప్‌లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అధికారులకు కలెక్టర్ బహుమతులను పంపిణీ చేశారు. నాటు సారా నిర్మూలనకు నాటు సారా సేవించడం ఆరోగ్యానికి హానికరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ అని వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్‌ండెంట్ దేవదత్తు పాల్గొన్నారు.

యువతకు ఇచ్చిన హామీలు
కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రవ్యాప్తంగా పోస్టులు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అన్సారికి ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రకాశం జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారన్నారు. కానీ నోటిఫికేషన్ మిగతా 2 లో ...

ఫిర్యాదుదారులపై సహృదయ భావనతో వ్యవహరించాలి

7లో

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారానికి
విడతల వారీ ఉద్యమం

ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపులు భాగంగా జిల్లాలో జరిగే విడతల వారీ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సిద్దయ్య అధ్యక్షతన సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు శ్రీరామ్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలు స్మార్ట్ మీటర్స్ ప్రవేశపెట్టిన తరుణంలో ఈపాటికి పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతున్నారని, ప్రస్తుతకూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు విధానం అమలు చేయమని చెబుతూనే ప్రైవేట్ ఫ్యాక్టరీలకు చిన్నచిన్న కర్మాగారాలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి, గృహ మిగతా 2 లో ...

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటుగా ఆయన సహచర పార్లమెంట్ సభ్యులు ఈ విందుకు హాజరయ్యారు. -విశాలాంధ్ర, ఒంగోలు :

కులం పేరుతో మహిళపై దూషణలు

- ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగిపై పీహెచ్‌సీ వైద్యుడు జులుం
- వేధింపులకు తాళలేక ఆత్మహత్యాయత్నం
- గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స
- మూడు నెలలు జీతం ఆపేసిన వైనం
- కక్ష్య సాధింపుతో ఆర్డీకి సరెండర్
- న్యాయం చేయాలంటున్న సహచర ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ వైపు ప్రకటనలు చేస్తూ ఆ దిశగా కార్యచరణ చేస్తుంటే బాపట్ల జిల్లాలో దళిత మహిళ ఉద్యోగిపై కులం పేరుతో జాతి పేరుతో పరుష పదజాలంతో పీహెచ్‌సీ వైద్యుడు వేధించి ఆత్యహత్య చేసుకునేలా ప్రేరేపించిన పరిస్థితి నెలకొంది. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి పడి నా ఉద్యోగం నాకు ఇవ్వాలంటూ మహిళలకు రక్షణ కల్పించాలంటూ మహిళ ఉద్యోగులపై వేదింపులు అరికట్టాలంటూ సహచర ఉద్యోగులతో రోడ్డుపై బైఠాయించి దీక్ష చేపట్టి నినదిస్తున్న పరిస్థితి బాపట్ల జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయ మందు సోమవారం చోటుచేసుకుంది.

– బాధిత మహిళా ఉద్యోగి పసుపులేటి సరోజిని తెలిపిన వివరాల మేరకు జిల్లాలోని యద్దనపూడి పీహెచ్‌సీ నందు జాగర్లమూడిలో గత మూడు ఏళు గా ఎంఎల్‌హెచ్‌పీగా ఉద్యోగం చేస్తున్నానన్నారు. అయితే నా ప్రసూతి సెలవులు అనంతరం నా ఉద్యోగంలో తిరిగి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి నా రికార్డులు కనిపించకపోవటంతో ఆసుపత్రిలో ఉన్న ఆషా కార్యకర్తను, ఏఎన్‌ఎంను అడగగా వారు తెలీయదు అనటంతో కొత్త రికార్డును కొన్నారు. అయినా 9 నెలలకు మరోసారి రికార్డులు కనిపించలేదు. అప్పుడు అడగగా నిన్ను ఉద్యోగం చేయనీయకుండా తీసేస్తామని దుర్భషలాడటంతో గొడవ మిగతా 2 లో ...

రాజ్యసభ సభ్యులు వైవీకి మాతృవియోగం

సంతాపం తెలియజేసిన రాజకీయ నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : టిటిడీ మాజీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి యెర్రంరెడ్డి పిచ్చమ్మ సోమవారం మృతి చెందారు. వారి పవిత్ర ఆత్మకు మనశ్శాంతి కలగాలని కోరుకుంటూ ఒంగోలులో వైవీ సుబ్బారెడ్డి నివాసంలో ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ చుండూరు రవి బాబు, నగర అధ్యక్షులు కటారి శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, లంకపోతు అంజిరెడ్డి, నన్నపురెడ్డి రమణమ్మ, దాసరి కరుణాకర్ నాయకులు కార్యకర్తలుతో పాటుగా మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

ఎంఈఓ కొండారెడ్డికి మాతృ వియోగం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీయస్‌పురం ఎంఈఓ రాజాల కొండారెడ్డి తల్లి రాజాల లక్ష్మమ్మ ఆదివారం రాత్రి 10-30 నిమిషాలకు కనిగిరిలో స్వర్గస్థులు అయినారు. మండలములోని ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, యల్ అంతోనీ, డి సుబ్బరాయుడు, జి రామకృష్ణ కె చెన్నయ్య తదితరులు వారి భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కొండారెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారానికి విడతల వారీ ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నంలో ఉన్నదన్నారు. అదే జరిగితే విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతారని వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని. (ఎస్కో అకౌంట్స్) బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలని, ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్ల పరిష్కారం కై జిల్లాలో ఈనెల 18వ తేదీన విద్యుత్ శాఖ ఎడిఇ కార్యాలయా ల వద్ద, 20వ తేదీన ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రాలు అందించాలని, 24వ తేదీన కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వాలని, 27తేదీన సీఎండీ వినతి పత్రం ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపులు, విజయవంతం చేయాలని జిల్లాల్లో ఉన్న మీటర్ రీడర్స్ అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో అద్దంకి డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ మధు కుమారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వెలు బడలేదు. నోటిఫికేషన్ లేక లక్షలాదిమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లో లక్షల్లో ఫీజులు చెల్లించి నోటిఫికేషన్ వెలువడక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అదేవిధంగా అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం, నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోస్టులలో అన్యాయం జరిగిందని తగిన పోస్టులు మంజూరు చేయలేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని జిల్లాలకు స్థానిక అవసరాల రీత్యా పోస్టుల మంజూరు జరిగేలా , త్వరితగతిన డీఎస్సీ నోటిఫికేషన్ అన్ని వివరాలతో వెలువడేలా కృషి చేయాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్యగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్, హరికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక అక్కడక్క పంటకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక మరోవైపు గిట్టుబాటు ధర లేక కౌలు రైతులు అనేక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొండయ్య ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కొండయ్య విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ వస్తుందని అన్నారు. వెనుకబడిన మార్కాపురం డివిజన్‌లో వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు అనివార్యంగా వ్యవసాయరంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు వివిధ బ్యాంకులలో పంటకోసం రుణాలను కూడా మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పదేపదే ప్రకటించే పాలకవర్గం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆయన విమర్శించారు. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితేనే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఇటీవల బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 359 కోట్ల రూపాయల నిధులు ఏ మాత్రం సరిపోవని కావున 2 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొండయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోటేశ్వరరావు, డి నాగూర్‌వలి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశింలు పాల్గొన్నారు.

ఆత్మహత్యలపై షార్ట్ ఫిలిమ్..

విశాలాంధ్ర-ఒంగోలు : క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ సత్తాచాటుతున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజానికి ఉపయోగపడే అంశాలు చిత్రీకరించడంలో తాము ఎప్పుడూ ముందే అని మళ్లీ మళ్లీ నిరూపిస్తున్నారు. జాతీయస్థాయి ఫెస్ట్‌లో తమ సత్తాచాటారు. ఆత్మహత్యలపై నివారణ పై క్విస్ విద్యార్థులు చిత్రీకరించిన సందేశాత్మక షార్ట్ ఫిలిమ్ కి మొదటి బహుమతి లభించింది. పద్మావతి మహిళా యూనివర్సిటీలో విరించి - 2025 పేరుతో ఫెస్ట్ ఏర్పాటు చేసి పలు పోటీలు నిర్వహించారు. దాంట్లో పాల్గొన్న క్విస్ విద్యార్థులు యాచవరపు జాషువా దానియల్, మన్నేపల్లి సుప్రియ, కట్టా జాహ్నవి, కట్టా సృజన, పాతపాటి రేష్మిత, గిరిశాల మధులత మొదటి బహుమతి సాధించారు. దీంతో వారికి మొదటి బహుమతిని అందజేశారు. జడ్జిలు. ప్రశంస పత్రం, జ్ఞాపికతో పాటు వెండిని కూడా బహుమతిగా ఇచ్చారు. విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి అభినందించారు. విద్యార్థులు చదువులో ముందు ఉంటూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో, సమాజానికి ఉపయోగపడేలా, సమాజ హితంగా ఇలాంటి షార్ట్ ఫిలిమ్స్ తీసి సత్తా చాటడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు అన్నారు. కార్యక్రమంలో సీఎస్ ఈ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఐటీ హెచ్ వోడీ డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు. కాలేజి యాజ మాన్యానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలేరమ్మ జాతరలో జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం గ్రామస్తులు నిర్వహించిన పోలేరమ్మ జాతరలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆమె వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్, కాలూరి రమణయ్య, సూనె వెంకటరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య, గొంగటి పోలిరెడ్డి, చీరాల ఇశ్రాయేల్, ఐలూరి శ్రీనివాసరెడ్డి, రామారావు, వడ్లమూడి బుజ్జి ఉన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం గుర్తింపు

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ మండలం మరియు కురిచేడు మండలాల సరిహద్దు గ్రామమైన గంగ దొనకొండ సరిహద్దులో గుర్తు తెలియని మహిళ మృత దేహాన్ని గుర్తించినట్లు ఎస్ఐ టి.త్యాగరాజు తెలిపారు. మృతురాలు సుమారు 50 ఏళ్ళ వయస్సు కలిగి చిలకపచ్చ రంగు చీర, వంకాయ రంగు జాకెట్టు, గులాబీ రంగు లంగా ధరించి ఉన్నారు. గత రెండు మూడు రోజుల్లో ఎవరైన మహిళ తప్పి పోయినా లేదా కనిపించక పోయినా పోలీసు వారికి సమాచారం తెలియజేయాలని ఎస్ఐ త్యాగరాజు తెలిపారు.

కులం పేరుతో మహిళపై దూషణలు

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు అని రూ.20 వేలతో రికార్డులు కొన్నారు. ఈ విషయం ఆసుపత్రి వైద్యాధికారి పమిడి శ్రీహర్షకు తెలుపగా ఆషా ఏఎన్ఎం చెప్పిన విధంగా నీవు ఉండాలని వైద్యుడు నాకు చెప్పారన్నారు. డీఎంహెచ్‌వో ఆసుపత్రికి తనిఖీకి వచ్చిన సమయంలో నా రికార్డులు సక్రమంగా చూపించకపోవటంతో నన్ను మందలించి రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని అవకాశం ఇచ్చారన్నారు. నా రికార్డులు పూర్తి చేసి వైద్యాధికారి శ్రీహర్షకు చూపించానన్నారు.

వైద్యాధికారి పమిడి శ్రీహర్ష నా ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటూ నేను కనిపించినప్పుడల్లా దగ్గరకు పిలిచి తాటతీస్తా..ఏవమ్మా నిన్ను బుజ్జగించాలా, లాలిపాట పాడి ఆడించాలా... అంటూ పది మందిలో చులకనగా మాట్లాతున్నారన్నారు. ఆసుపత్రికి రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చానని నెపంతో నన్ను పెద్ద పెద్దగా అరుస్తూ వాళ్ళ మనుషుల చేత నన్ను బయటకు నెట్టి గంటసేపు బయట నిలబెట్టారన్నారు. మహిళ అనే జాలి కూడా లేకుండా నాపై కక్ష్య సాధింపు చర్యలు చేపడుతూ నీ ఉద్యోగం పీకేస్తాను అని బెదిరించారని వాపోయారు. నెల్లూరు లాంటి మారుమూల ప్రాంతాలకు బదిలీ చేస్తాను అంటూ బెదిరుస్తూ నన్ను ఆర్.డి. కార్యాలయంకు సరెండర్ చేశారన్నారు. ఆర్డీ కార్యాలంలో అధికారిని కలిసి నా విషయం చెప్పుకోగా నువ్వు ఉన్న ప్రాంతంలో ఉద్యోగం చేసుకో, ఎటువంటి బదిలీలు లేవు అని అధికారి చెప్పారన్నారు. ఇదే విషయాన్ని నేను పనిచేస్తున్న ఆసుపత్రి వైద్యాధికారి శ్రీహర్షకు చెప్పగా నువ్వు ఇక్కడ ఉద్యోగం చేయడానికి వీలులేదని నాకు 3 నెలల నుండి జీతం రాకుండా చేశారని చెప్పారు. అదేవిధంగా అనేకసార్లు జాతి తక్కువ దానివని చులకనగా మాట్లాడుతున్నారని సరోజిని కన్నీటి పర్యాంతమైయ్యారు. ఆసుపత్రిలో తోటి ఉద్యోగులను కూడా ఇటువంటి బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఈ నెల 8వ తేదీన వైద్యాధికారి కావాలనే నాతో గొడవ పెట్టుకొని నా యఫ్.ఆర్.యస్. తంబ్ వేయకుండా ఆపివేశారన్నారు. దళిత మహిళనైన నేను ఆత్మగౌరవాన్ని చంపుకోలేక, వేరే మార్గం లేక ఆత్మహత్యయే శరణ్యంగా భావించి వైద్యాధికారి వేధింపులు తట్టుకోలేక 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ఎలుకల మందు తాగటంలో గుంటూరు జీజీహెచ్‌కు తీసుకుని వెళ్లి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రాణాపాయస్థితిని బయట పడ్డానని నన్ను వేధింపులకు గురిచేస్తున్న యద్దనపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహర్షపై చర్యలు తీసుకుని నేను చేసే ప్రదేశంలో నాకు ఉద్యోగం కల్పించాలని మూడు నెలలుగా ఆపివేసిన నా జీతం చెల్లించాలని సరోజిని వాపోయారు.నిరసన దీక్ష చేపట్టిన ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయులు సంఘీభావం తెలిపారు.

ఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర - కనిగిరి: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ లోని మార్చురీ విభాగం శిథిలావస్థకు చేరడంతో తొలగించడం జరిగిందన్నారు. పేషెంట్ మరణిస్తే ప్రస్తుతం పోస్ట్ మార్టం పి.హెచ్.సి లోనే చేయాల్సి వస్తుందన్నారు. అక్కడ కూడా మార్చురీ సక్రమంగా లేకపోవడంతో వేరొక ప్రాంతానికి బాడీని తరలించాలంటే 10 నుంచి 20 వేలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ను ఆర్భాటంగా అన్ని చోట్ల ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించలేదన్నారు. విలేజ్ క్లినిక్స్ లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని అలాగే అవసరమైన మెటీరియల్స్ తో పాటు డాక్టర్స్‌కి సహాయకారిగా ఆయాలను నియమించాలని కోరారు. ఫార్మసీ షార్టేజ్ ఉండడం వల్ల కొన్ని పి.హెచ్.సి, విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో వైద్యం అందించేందుకు డాక్టర్స్ కు ఇబ్బందిగా ఉంటున్నారు. ఇటీవల కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో దాతల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ హాస్పిటల్ లో నెలకి వంద నుంచి 2 వందల సర్జరీలు గతంలో జరిగేవి అలాంటిది ఇప్పుడు డాక్టర్స్ కొరవ వల్ల ప్రజలకు సరిగ్గా వైద్యం అందించలేకపోతున్నాం అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాలంటే మత్తు డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆపరేషన్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వేరొక హాస్పిటల్ నుంచి మత్తు డాక్టర్ ను తీసుకువచ్చి దాతల సహకారంతో ఆపరేషన్ చేయడం ప్రారంభించాం. కానీ గతంలో జరిగిన విధంగా పేదలకు వైద్యం అందించాలంటే వీలైనంత త్వరగా అవసరమైన డాక్టర్స్ తో పాటు మత్తు డాక్టర్‌ను నియమించాలని ఆయన ప్రభుత్వాని కోరడం జరిగింది.

రాయితీపై యంత్ర పరికరాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా అవసరమైన యంత్ర పరికరాలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ సోమవారం తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాలు కావలసినవారు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. తైవాన్ స్ప్రేయర్ 10 వేలు రాయితీ, బ్యాటరీ స్ప్రేయర్ 1000 రాయితీ, రోటవేటర్ 46 వేలు రాయితీ, పవర్ విడర్ 35 వేలు రాయితీ, అదేవిధంగా నాగళ్ళు, విత్తనపు ఎద గొర్రు ఉన్నాయని అన్నారు. మొత్తం విలువ 7 లక్షల 73 వేల రూపాయలు అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆ రెండు కేంద్రాలలో మొత్తం 472 మంది విద్యార్థులకు గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 212 మందికి గాను 210 మంది హాజరైనారు. ఆదర్శ పాఠశాలలో 260 మందికి గాను 255 మంది హాజరైనట్లు వారు తెలిపారు. 7 గురు విద్యార్థులు హాజరు కాలేదని డిపార్ట్మెంటల్ అధికారులు ఎస్ ఆదాం, మల్లికార్జున రావు తెలిపారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాలలో చదువు లేని వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వెలుగు ఏపిఎం ఎం హనుమంతరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం వయోజన విద్య సూపర్వైజర్ ఎస్ రవీందర్ రెడ్డి అధ్యక్షతన వయోజన విద్య పై మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటివరకు గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దామన్నారు. మరికొందరు ఉన్నారని వారికి కూడా చదువు నేర్పిస్తామన్నారు. గ్రామాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు చదువు లేని వారిని గుర్తించి వారికి చదువు నేర్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి కే కోటేశ్వరరావు, కే రత్నకుమారి, అకౌంటెంట్ జి మార్తమ్మ, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగంతో అసాంఘిక కార్యక్రమాలకు చెక్

విశాలాంధ్ర-కొండపి : పోలీసు వ్యవస్థ డ్రోన్లు వినియోగించి అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టనున్నట్లు కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ తెలిపారు. కొండేపి సర్కిల్ పరిధిలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్లకు, సిబ్బందికి డ్రోన్ వినియోగం మీద సోమవారం సిఐ సోమశేఖర్ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. డ్రోన్లతో అసాంఘిక కార్యక్రమాలను నివారించడం, ట్రాఫిక్ ను రెగ్యులేట్ చేయడం, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అనుమానాస్పద ప్రదేశాలను చెక్ చేయడము, వ్యక్తుల మీద నిఘ పెట్టడము మొదలు చర్యలను చేయవచ్చని తెలపడం జరిగింది. సర్కిల్ పరిధి లోని ఎస్ఐలకు మరియు సిబ్బందికి కచ్చితంగా డ్రోన్ వినియోగించడంలో తర్ఫీదు కలిగి ఉండాలని చెప్పి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి 19న చలో విజయవాడ

విశాలాంధ్ర-ముండ్లమూరు : అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కరించేందుకు ఈనెల 19న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రకాశం జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అండ్ గౌరవాధ్యక్షులు వి.హనుమారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో సోమవారం అగ్రిగోల్డ్ యూనియన్ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి 10 సంవత్సరాల తొమ్మిది మాసాలు గడిచిందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన కంపెనీ ఆస్తులు అటాచ్మెంట్ చేసినప్పటికీ నీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపు చేయడంలో విఫలమైందన్నారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసింది అన్నారు. దీంతో ఎంతోమంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్య చేసుకున్నారని, ఆత్మహత్య చేసుకున్న వారికి ప్రభుత్వం 10 లక్షలు పంపుతామని చెప్పి ఆ మాటే మర్చిపోయిందన్నారు. తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి తిరుపతిరావు, అగ్రిగోల్డ్ జిల్లా ఉపాధ్యక్షులు వి నరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి, అగ్రిగోల్డ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రసాద్, అగ్రిగోల్డ్ ప్రచార కార్యదర్శి చందు వెంకటేష్, అగ్రిగోల్డ్ కార్యవర్గ సభ్యులు వి పెద్దన్న, అగ్రిగోల్డ్ మండల కార్యదర్శి జి చిన్న పరిధి పాల్గొన్నారు.

'పేస్'లో ముగిసిన వర్క్‌షాప్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ట్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు" పి.సి.బి డిజైన్" మీద వర్క్ షాపు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా యస్.వి. టెక్నాలజీస్, నెల్లూరు, మేనేజింగ్ డైరెక్టర్ బి.వెంకట సుమంత్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పి.సి.బి డిజైన్‌కు ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాల టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సర్క్యూట్ డిజైనింగ్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని, ఇటువంటి అవగాహనా సదస్సులు ఎంతో ఉపయోగదాయకమని పేర్కొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLRESGUN000005006968 1. కె. జనార్ధనరావు అలియాస్ కరణం జనార్ధనరావు, 2. కరణం అనూష	29 జనవరి-2025	06-మార్చి-2025	06-మార్చి-2025 నాటికి రూ.13,68,384.00/- (పదమూడు లక్షల అరవైఎనిమిది వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: బాపట్ల జిల్లా (పాత ప్రకాశం), పర్చూరు మండలం, పర్చూరు ఎస్ఆర్‌ఓ పరిధిలు, చెరుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డి.నం.8-26, అసెస్‌మెంట్ నం.1856, ఆర్.ఎస్.నం.616/1డి వద్ద 450 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన నివాసిత భవనంతో పాటు 94 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: దాసరి సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్ - 24 అ॥లు, పడమర: పుప్పాల వరలక్ష్మి ఆస్తి-36 అ॥లు, ఉత్తరం: హైదర్ ఖాన్ ఇంటి ఆస్తి-24 అ॥లు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: ప్రకాశం, తేదీ: 18 మార్చి, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, సి/ఓ. బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై-పూనె రోడ్డు, అకృది, పూనె-411035 బ్రాంచ్: 1వ అంతస్తు, డోర్‌నం.14 21 85, ధర్మవ్‌రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట, చీరాల, ఆంధ్రప్రదేశ్ -523155.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్ధక ఆస్తులుగా (ఎన్‌పిఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎక్కౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు పెట్టిన స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
లోన్‌ఎక్కౌంట్ నం: **P6R9PBL3307445** 1. శ్రీకాంత్ ట్రెండ్స్, దాని భాగస్వాములు (1) దామా వెంకట నారాయణ తండ్రి వెంకటేశ్వర్లు దామా (2) దామ శ్రీకాంత్ తండ్రి వెంకట నారాయణ దామా ఆర్/ఓ. 37-1-256 ట్రంక్ రోడ్ వార్డ్ నం.5, ఒంగోలు, ప్రకాశం 523002. ఆంధ్రప్రదేశ్ మరియు ఆర్/ఓ. డోర్ నెం. 3-179, అసెస్‌మెంట్ నెం. 519, ఎస్. నెం. 532/1 కుంకలమర్రు గ్రామ పంచాయతీ కారంచేడు మండలం ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523168 వద్ద కూడా. **2. దామా వెంకట నారాయణ తండ్రి వెంకటేశ్వర్లు దామా 3. దామా శ్రీకాంత్ తండ్రి వెంకట నారాయణ దామా. వరుస నం. 2& 3 ఇద్దరి చిరునామా:** 13-11-23/2 కొత్త వారి వీధి దర్శి కాంపౌండ్, బాపట్ల, గుంటూరు 522101 **4. సత్యవతి దామా భర్త వెంకటేశ్వర్లు దామా 5. వెంకటేశ్వర్లు దామా తండ్రి రామ చంద్రయ్య వరుస నం. 4 & 5 ఇద్దరి నివాస** చిరునామా: ఆర్/ఓ. 5-60 కుంకలమర్రు, ప్రకాశం 523168.	ఆంధ్రప్రదేశ్-523168, ప్రకాశం జిల్లా కారంచేడు మండలం, కుంకలమర్రు గ్రామ పంచాయతీ, ఎస్.నం.532/1, అసెస్‌మెంట్ నం.519, డోర్ నం.3-179 యొక్క ఆస్తి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: పంచాయతీ బజార్ సరిహద్దు, పడమర: ప్రభుత్వ బజార్ సరిహద్దు, ఉత్తరం: దామా సుబ్బారావు ఆస్తి సరిహద్దు, దక్షిణం: పంచాయతీ బజార్ సరిహద్దు.	**24.02.2025** 24.02.2025 నాటికి **రూ.22,33,133/-** (ఇరవై రెండు లక్షల ముప్పైమూడు వేల నూట ముప్పైమూడు రూపాయలు మాత్రమే

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా సూచించడమైనది.

తేది: 18.03.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు 'ఏ' గ్రేడ్ ప్రదానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని డి.యస్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఏగ్రేడ్ వచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి తెలిపారు, కళాశాలకు "ఏ" గ్రేడ్‌ను కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి మార్గదర్శకాలను అనుసరించి ప్రదానం చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ, కళాశాలలో విద్యా సంబంధిత అంశాలపై అకడమిక్ ఆడిట్ నిర్వహించామని తెలిపారు.అకడమిక్ అధికారులుగా బాపట్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు షేక్ అబ్దుల్ కలాం, కందుకూరు టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె సుజాత వ్యవహరించారు. వారు కళాశాలలో డిజిటల్ తరగతి గదులు, సెమినార్ హాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ పి.కుసుమ కుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, డాక్టర్ పి ఇందిరా, డాక్టర్ ఎవి రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అకడమిక్ ఆడిట్ ఫలితంగా డి.యస్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు "ఏ" గ్రేడ్‌ను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-దొనకొండ: 10వ తరగతి పరీక్షలు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు విద్యాధికారి ఎన్.సాంభశివరావు తెలిపారు. ఏ, బీ రెండు పరీక్షా కేంద్రాలలో మండలంలోని 11 పాఠశాలల విద్యార్థులు మొత్తం 567 మందికి గాను కేవలం ఒక్క విద్యార్థి మినహా మిగిలిన వారందరూ హాజరైనట్లు తెలిపారు. పరీక్షల ఛీఫ్‌లుగా జయేంద్రరెడ్డి, రమణయ్య, డిపార్ట్‌మెంట్ అధికారులుగా ఉమామహేశ్వరరెడ్డి, గోపాల్ నాయక్‌లు పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్‌లో ఉంచి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తును పోలీస్ వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన కదిరి రాణి

విశాలాంధ్ర-కనిగిరి : పట్టణానికి చెందిన పి.బాల సత్యంరెడ్డి కుమార్తె వివాహం ఆదివారం రాత్రి కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు సతీమణి కదిరి రాణి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ సతీమణి మాధవి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, ముత్యాల ప్రతాప్ తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపండి

విశాలాంధ్ర - తాళ్లూరు: తమ వంశస్తులు, కుటుంబసభ్యులు అమ్మన పొలం హద్దులలో కాకుండా హద్దులు మార్చి నిర్మాణాలు చేస్తున్నారని శివరామపురం గ్రామానికి చెందిన అనపర్తి షడక్ తహసీల్దారుకు ఫిర్యాదు చేసారు. తండ్రి నుండి వచ్చిన వారసత్వం ఆస్తిలో తన అన్న అనపర్తి పభుదాస్ 50 సెంట్లను వాదపల్లి అంజమ్మకు విక్రయించగా ఆమె వెన్నపూస ఆదిలక్ష్మికి విక్రయించగా ఆమె బొగ్గల సమర సింహా రెడ్డికి విక్రయించినట్లు చెప్పారు. అయితే రిజిస్ట్రేషన్ జరిగిన హద్దులలో కాకుండా తనకు వచ్చిన భూమిలో నిర్మాణాలు చేస్తున్నట్లు ఫిర్యాదు చేసారు. పూర్తిగా పొలంను హద్దులను పరిశీలించి తగిన న్యాయం చెయ్యాలని ఆయన తహసీల్దార్ సంజీవ రావుకు విన్నవించారు.

మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర - కనిగిరి:
పట్టణంలోని మసీదుల వద్ద సోమవారం పరిశుభ్రతా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థనలు నిర్వహించుకునేందుకు మసీదుల వద్దకు వచ్చే ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ తరపున చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించడంతో ఆయన సూచనలు మేరకు పట్టణంలో మసీదుల వద్ద చెత్త, వ్యర్థాలను, తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అందులో భాగంగా పట్టణంలోని ఏడవ వార్డు ఆలీ మసీదు వద్ద సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ తో కలిసి మసీదు పరిసర ప్రాంతాలలోని చెత్త, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రంజాన్ మాసం ముగిసే వరకు మున్సిపాలిటీ తరపున మసీదుల వద్ద శానిటేషన్ కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే మసీదుల నిర్వాహకులు మున్సిపాలిటీ అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ కార్యదర్శి పవన్ ,మేస్త్రి రత్తయ్య పాల్గొనడం జరిగింది.

చైనాలో గ్రానైట్ ఎగ్జిబిషన్‌కు 'బూచేపల్లి'

విశాలాంధ్ర- చీమకుర్తి : చైనాలో జరుగుతున్న అంతర్జాతీయ గ్రానైట్ ఎగ్జిబిషన్‌కు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వెళ్లారు. ఆయనతో పాటు చీమకుర్తి వైసీపీ అధ్యక్షులు కిష్టిపాటి శేఖర్ రెడ్డి, బూచేపల్లి రిలాసారెడ్డి బి.ప్రసాద్ రెడ్డి, బి.కృష్ణారెడ్డి, రవి, లక్కు వెంకటేశ్వర్లరెడ్డి, బాపతి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'

విశాలాంధ్ర - కనిగిరి: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కల్లూరి సుబ్బారెడ్డి సుబ్బరత్తమ్మ కుమారుడు కల్లూరి రవీంద్రారెడ్డి ఆశ వివాహ వేడుకలో సోమవారం కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడతల కస్తూరి రెడ్డి, దంతులూరి ప్రకాశం, లక్కీరెడ్డి తిరుపతిరెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, షేక్ రహీం, దామిరెడ్డి నాగేంద్ర, కటికల వెంకటరత్నం, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, దాదిరెడ్డి మాల కొండారెడ్డి, పోలక సిద్దారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, మందాడి కృష్ణారెడ్డి, సుబ్బారామరెడ్డి, గరాటరెడ్డి, సుబ్బారావు,కల్లూరి రవీంద్ర, నరసింహ రెడ్డి, మాధవరెడ్డి, గుదే రమణయ్య, లొకిరెడ్డి అంకిరెడ్డి, గోడి నారాయణ రెడ్డి, ఇండ్ల శ్రీకాంత్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్లూరు : మండలంలో పది పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో 818 మంది గాను 808 మంది పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి జి సుబ్బయ్య తెలిపారు. మండలంలో బొద్దికూర పాడు- ఏ, బి కేంద్రాలు, తూర్పుగంగవరంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, జాహ్నవి హైస్కూల్, తాళ్లూరులో వికె ఉన్నత పాఠశాల, సరస్వతి హైస్కూల్లు పరీక్షా కేంద్రాలను ఎంఈఓ జి సుబ్బయ్య పరిశీలించారు. ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్‌లుగా వై శివ రామక్రిష్ణ ప్రసాద్, ఎం రమణా రెడ్డి, బండి శ్రీనివాస రావు, ఎం వెంకటేశ్వర్లు, అంజలి, రామారావు, డీఓలుగా కోటేశ్వరరావు, పాపా రావు, సీహెచ్ నాగేశ్వర రావు, ఎం. యలమందా రావు, కె శ్రీనివాస రావు, నాగి రెడ్డి లు వ్యవహరించారు. ఎస్ఐ మల్లికార్జునరావు తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులకు ఆయా కేంద్రాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ప్రకృతి సాగు ఉత్పత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర - తాళ్లూరు: మంచి ఆరోగ్యం కోసం మంచి ఆహారం తినాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి కోరారు. మండల కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం ప్రకృతి సాగు ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించారు. వ్యవసాయాధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం అందరూ మందులు వాడుకుంటారని ఆహార పదార్థాలే మందుల కంటే మంచి వన్న విషయాన్ని గ్రహించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. అనేక మంది అధికారులు, ప్రజలు ప్రకృతి ఉత్పత్తులను కొనుగోలు చేసారు. కార్యక్రమంలో ఐ సీఆర్ ఏ లు కోటి రత్నం, వాణి, కోటి అనంత లక్ష్మి, మౌనిక పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలసంబంధించి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలియజేశారు. సోమవారం మండలంలో మొత్తం 585 మంది విద్యార్థులకు గాను 581 మంది హాజరవగా నలుగురు గైర్హాజరవ్వడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 285మందికి గాను 282 మంది, హాజరవగా 03 విద్యార్థులు గైర్హాజరావ్వటం జరిగింది, రవీంద్ర ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 150 మందికి గాను 150 మంది విద్యార్థులు హాజరైయున్నారు. వసంత జూనియర్ కాలేజీ, దోర్నాల నందు 150 మందికి గాను 149 హాజరవగా ఒక్కరు గైర్హాజరైయున్నారు.

విజయ్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన బొండా ఉమ, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలానికి చెందిన డాక్టర్ చెనికల శ్రీనివాసులు విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను సోమవారం విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. బోండా ఉమామహేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్‌లు డాక్టర్ చెనికల శ్రీనివాసులను అభినందించారు. బోండా ఉమామహేశ్వరరావును, దారపనేని చంద్రశేఖర్ లను డాక్టర్ శ్రీనివాసులు దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి,నూతలపాటి బాల వెంగయ్య, లక్ష్మయ్య, రాము, వెంకటేశ్వర్లు,చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, వెంకటయ్య, మల్లికార్జునరావు, దబ్బుగోట్టు కృష్ణయ్య, మానం మల్లికార్జునరావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ చెనికల నాగార్జున , భాను హాస్పిటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీనివాస్, చెనికల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

బంగారు గొలుసు అపహరణ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల :
మండల కేంద్రమైన దోర్నాలోని మధ్యాహ్నం వేళ ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్ళిన సంఘటన మండల కేంద్రం అయినా దోర్నాలలోని వెంకటసుబ్బయ్య నగర్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగింది. అందిన సమాచారం కొరకు చీదెళ్ల శ్వేత అనే మహిళ, ఇంటి బయట ఉండగా ఓ వ్యక్తి హటాహటిన వచ్చి మెడలోని బంగారు గొలుసును లక్కొని పరారయ్యారు. దీంతో ఆ మహిళ స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ వి మహేష్ ఆ సంఘటనను సీసీ కెమెరాలు చూసి ఆ వ్యక్తి కోసం దోర్నాల ఎస్ఐ వి మహేష్, తన సిబ్బందితో, హటా హటాన మండల కేంద్రమైన దోర్నాలలోని పలుచోట్ల ఆ వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

వెచ్చావెంకటసుబ్బయ్య నగర్ రెండవ లైన్‌లో దొంగతన ఘటన కలకలం రేపింది. ఓ అపరిచిత వ్యక్తి ఇంటి ముందు ఉన్న గృహిణి మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటన సీసీ కెమెరాలో నమోదైంది.పెద్దదోర్నాల ఎస్సై వి. మహేష్ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి, నిందితుడిని పట్టుకునే చర్యలు చేపడుతున్నారు.

ఆర్జీదారులకు భోజన సౌకర్యాలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలను తీర్చే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేపట్టారు. స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలు విన్నవించు కోవడానికి వచ్చే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి భోజన సౌకర్యాలను కల్పించారు. ప్రజా సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను చూసి చలించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు భోజన సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనకు రూపకల్పన చేశారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్‌లో సుమారు 200 మందికి అర్జీదారులకు భోజన సౌకర్యాలను అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన 'పది' పరీక్షలు

విశాలాంధ్ర- పర్చూరు: పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. మండలంలోని నాలుగు కేంద్రాలలో పరీక్షలు జరుగు తున్నాయి. మొత్తం 672 మందికి , 656 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 16 మంది గైరుహాజరు అయ్యారని మండల విద్యాధికారులు సత్యనారాయణ, వెంకటరామయ్య తెలిపారు. వైజర్ హైస్కూల్‌లో 188 మందికి ఇద్దరు, ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో 268 మందికి ముగ్గురు, జూనియర్ కళాశాలలో 163 మందికి నలుగురు, అన్నంభొట్ల వారిపాలెం జడ్పీ స్కూల్‌లో 53 మందికి ఏడుగురు పరీక్షలకు హాజరు కాలేదని వారు తెలిపారు. పరీక్షల తనిఖీ అధికారులు కేంద్రాలను సందర్శిం చారని తెలిపారు. ఎస్సై మాల్యాద్రి కేంద్రాలను పరిశీలించారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత

విశాలాంధ్ర-కొమరోలు : 15 సంవత్సరాల వయసులో ఓ యువకుడు తన పుట్టినరోజు నాడు సామాజిక సేవా కార్యక్రమాన్ని చేసే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొమరోలు మండలంలోని గోహర పల్లె గ్రామానికి చెందిన 15 సంవత్సరాల జంగాల రామ్ చరణ్ నాయుడు సోమవారం తన పుట్టినరోజును జరుపుకుంటున్నాడు. అందరి మాదిరి రెస్టారెంట్ అంటూ, కేకులు జాములు అంటూ డబ్బులు వృధా చేయకుండా ఒక మంచి సేవ చేయాలని తలచాడు. పదిమందికి ఉపయోగపడేలా ఆ సేవ చేయాలని తలంపుతో గోనెపల్లి రంగనాయకులు సూచన మేరకు కొంత మంది అనాధలకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యు లతో కలిసి ఆ యువకుడు కొమరోలు లోని పురుషోత్తం పల్లె వెళ్లి రోడ్డు లోని సాయిబాబా ఆలయం వద్ద నివాసం ఉంటున్న సంచార ఎరుకల వారి కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్న వయసు నాడే ప్రజా సేవ చేయాలనుకునే ఆలోచన రామ్‌చరణ్‌నాయుడుకు రావడం అభినందనీయమని ప్రజలు ప్రశంసించారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి రూ.8.85 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి 8.85 లక్షలు మంజూరయ్యాయని మండల వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. ఈ పథకం కింద 52 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు 50% సబ్సిడీపై ప్రభుత్వ రాయితీపై అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో 13 రకాలు ఎస్సీ ఎస్టీలకు కేటాయించడం జరిగిందని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు సన్నా,సిన్న కార్ రైతులకు మాత్రమే ఈ పథకానికి అర్హులని గత మూడు సంవత్సరాలలో ఏదో ఒక సీజన్లో పంట నమోదు చేసుకొని ఉండాలన్నారు.

పది పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా వ్యాప్తంగా సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు సోమవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, సహాయ సిబ్బంది మినహా ఎవ్వరిని పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడం లేదు. వారి గుర్తింపు కార్డు,హాల్ టికెట్‌లను పరిశీలించిన తరువాతే అనుమతిస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్/ఇంటర్నెట్ సెంటర్లు మూసివేసే విధంగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పరీక్ష ముగిశాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగ డానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి యూనిట్ అధ్యక్షులు షేక్ మస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తహశీల్దార్ చరణ్‌కు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన డిఆర్,పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈహెచ్ఎస్ కార్డు ద్వారా వైద్యం అందించడంలో ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.శ్రీరామచంద్రమూర్తి, మారం కోటేశ్వరరావు,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర - యద్దనపూడి : పేద విద్యార్థుల అభ్యున్నతకు చేయూత అందించటం అభినందనీయమని టిడిపి నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ అన్నారు. మండలంలోని అనంతవరం ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు పలకలు, పుస్తకాలు,పెన్సిళ్ళు,పెన్నులు తదితర సామాగ్రిని అందించిన ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి యూత్ సభ్యులు 30 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు, ప్రభుదాస్, నరసయ్య, శేఖర్, పౌలు, బాజీ గ్రామ టిడిపి నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గంగెపోగు ఫ్రాన్సిస్ మృతికి అన్నా నివాళులు

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామంలో తాటిచెర్ల మాజీ సర్పంచ్ గంగెపోగు అలెగ్జాండర్ తమ్ముడు ఫ్రాన్సిస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఫ్రాన్సిస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఇబ్బందులు ఉంటే ఫోన్ చేయండి : ఎస్ఐ

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఇకపై పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకు మండల పరిధిలో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి టైంకు రావడానికి ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తన ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేస్తే తన వాహనంలో వారిని సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుస్తామని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు భరోసాగా ఉంటామని తెలిపారు. 9121102190 ఈ నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు పొందాలని కోరారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న మూడు పరీక్షా కేంద్రాలను గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య సోమవారం తనిఖీ చేశారు. నరేష్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సర్వేట్ హైస్కూల్‌లలో భద్రత ఏర్పాట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎగ్జామ్ బందోబస్తును పటిష్టంగా నిర్వహిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.

అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై 9 అర్జీలు వచ్చాయని,ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆర్డీవో ఎన్.రామలక్ష్మి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ఆదరణ-3పై జిల్లా స్థాయి సమావేశం

- ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆదరణ-3 పథకం గురించి జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు బాపట్ల అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 20న మేదర, బ్లాక్ స్మిత్, బ్రాస్ స్మిత్, వడ్రంగి,రజక వృత్తి దారులకు,21న టైలరింగ్, కుమ్మరి, శాలివాహన, నేత, సాధారణ శక్తి పనిముట్లు,నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు, 22న స్వర్ణకార, పాల వ్యాపారం,మత్స్యకార,వడ్డెర,మట్టి పని చేసే వృత్తిదారులకు బాపట్లలో ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంట లకు ఈ సమావేశానికి ఆయా కుల,వృత్తి సంఘాల నాయకులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

నూరు శాతం ఇంటి పన్నులు వసూలు

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో బి.సింగయ్య సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్ల డుతూ ఈ నెలాఖరుకు గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు నూరుశాతం వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఎరువు దిబ్బలను తొల గించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.షిఫోర్ సర్వేపై సమీక్షించారు. కార్యక్రమాలు ఈవోపీఆర్డీ ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 18 । మార్చి । 2025

ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పెట్టాలి

విశాలాంధ్ర - బాపట్లా టౌన్ : ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశ పెట్టాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కి సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు అర్జీ అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని గ్రీవెన్స్ దాఖలు చేశారు. ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్‌తో ఎన్నికలు జరిపించాలని సమాజవాది పార్టీ డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు,కాండ్రు శరత్‌కుమార్,జయ రావు,జిల్లపేగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చంద్రపాటిసత్యనారాయణ, రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రపాటి వెంకట రామమోహన్ రావు (రాంబాబు), ఉదయలక్ష్మి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బూర్లె రామసుబ్బారావు, జిట్టా శ్రీనివాసరావు, ఆర్.టి.సి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ,వక్కల గడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- బాపట్ల పట్టణం గడియార స్తంభం వద్ద జనసేన పార్టీ నాయకులు సాయి ఆధ్వర్యంలో అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంధ్రేయ, కుట్టు బోయిన రమేష్,సబినేని కిషోర్, శాలెం, తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సహకారంతో మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయతీలోని ఆంధ్ర కేసరి నగరంలో కృత్రిమ ఎరువులు, రసాయనాలు గురించి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పేద రైతులకు వ్యవసాయం చేసే సమయంలో కలిగే నష్టాలు అరికట్టడం, వ్యవసాయం లాభసాటిగా సాగడానికి అవలంభించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తెదేపా నాయకులు మంచాల లక్ష్మి తారకరాముడు, రైతులు, టిడిపి, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణంలో 32వ వార్డు హయర్ నగర్‌లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు తెలుగు యువత బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి అడే వంశీ అధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడే మరియమ్మ, బేతాళ మహాలక్ష్మి, కందుల రాజు, గొల్ల సిల్వాల్ పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే ఏపీ అభివృద్ధి

ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాలాంధ్ర - సంతనూతలపాడు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మెరుగైన అభివృద్ధి జరిగినట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులో సోమవారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా శాసన సభలో ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 47 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా 41 ఏళ్లు, సీఎంగా 15 సంవత్సరాలు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు చే పట్టడం ఉమ్మడి రాష్ట్రంలో ఒక రికార్డ్ అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రశంసించారు. హైదరాబాద్ ప్రజా రాజధాని, అమరావతి పోలవరం సృష్టికర్త, అభివృద్ధి ప్రదాత, నేటి సీఎం చంద్రబాబు అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నుండి పంచాయతీలకు మున్సిపాలిటీలకు కేటాయించిన 27 వేల కోట్లు నిధులను దారి మళ్లించకుండా స్థానిక సంస్థలకు కేటాయించి వికేంద్రీకరణకు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టం కట్టారన్నారు. విద్యుత్ వెలుగులను నింపారన్నారు. రహదారుల నిర్మాణాలు, పెట్టుబడులు ఆకర్షణ, ఉద్యోగాలు కల్పన, మహిళా సాధికారత ఎన్నో రంగాలను పిరికిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకె దక్కుతుందని అన్నారు.

గిట్టుబాటు ధర, పంట దిగుబడి లేక రైతులు దిగాలు

- పంట సాయం అందక అగచాట్లు

విశాలాంధ్ర - కొరిశపాడు : ఖరీఫ్ రబీ సీజన్‌లో వేసిన పంటలకు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక పంట సాయం అందక మిర్చి ఎంతో ఆందోళనలో ఉన్నారని సుమారు ఎకరాకి లక్షల్లో పెట్టుబడులు పెట్టి నష్టాలను చూడాల్సిన పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం మిర్చి పంట ముడత తెగులు రావడంతో దిగుబడి బాగా తగ్గిపోయిందని ఎక్కువ మంది రైతులకు 10 నుండి 15 క్వింటాల్స్ కంటే మించి పంట రావడం లేదని దానికి తోడు గిట్టుబాటు రేటు లేకపోవడం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టే పరిస్థితి కనిపిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటా 11,500 ధరతో రైతును ఆదుకోలేదని క్వింటా 20,000 రేటు ఉంటే లాభాలు రాకపోయినా అప్పుల నుండి గట్టున పడతామని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో 7 వేల నుండి 12 వేల లోపు కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నారు. సోమవారం సీపీఎం నాయకులు రావినూతలలో మిర్చి పంటలను పరిశీలించారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు తలపనేని రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మోండ్రు ఆంజనేయులు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాసులు, దశరథ రవి మల్లారెడ్డి రైతులను కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు.

తైక్వాండో పోటీలలో చీరాల మహిళల సత్తా

విశాలాంధ్ర - చీరాల : తైక్వాండో పోటీలలో సత్తా చాటి జాతీయ స్థాయిలో చీరాల పేరు వినిపించేలా కృషి చెయ్యాలని చీరాల మునిసిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ అన్నారు. ఆదివారం తెనాలి ఎన్టీఆర్ స్టేడియంలో అస్మిత కేలో ఇండియా ఉమెన్స్ లీగ్ జూనియర్ సీనియర్ తైక్వాండో పోటీ లలో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను చీరాల మునిసిపల్ కార్యాలయంలో కమీషనర్ అబ్దుల్ రషీద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ పథకాలు గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించాలని, భవిష్యత్తులో క్రీడా రంగములో ఉద్యోగ అవకాశాలు, ఆడపిల్లలకు ఆత్మ రక్షణగా ఎంతగానో దోహదపడుతుం దన్నారు. ఈ పోటీలకు పది జిల్లాల నుండి 150 మందిపైగా క్రీడాకారులు పాల్గొన్నారని చీరాల పట్టణం నుండి ఇరవై మంది పాల్గొనగా అందులో 13 మంది పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. చీరాల పట్టణం నుండి పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులు జూన్ నెలలో జరుగు సౌత్ జోన్ తైక్వాండో నేషనల్ మీట్లో పాల్గొంటారన్నారు. చీరాల నుండి నాలుగు స్వర్ణం,ఐదు రజిత,నాలుగు కాంస్య పతకాలు సాధించారని,పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్నమన్నారు. అనంతరం క్రీడాకారులకు శిక్షణ అందించిన ఎస్‌డి సల్లా ఉద్దీన్‌ని, సిహెచ్ వెంకట ప్రసాద్‌ని, పి.ప్రశాంత్ బాబులను అభినందించారు.

మీకోసం పట్టదా...!

- గైర్హాజరవుతున్న అధికారులు

విశాలాంధ్ర - సంతనూతలపాడు : రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ఎంపీడీవో డి సురేష్ బాబు ప్రధాన అధికారులు మాత్రమే హాజరవుతున్నారు. ఇతర శాఖల అధికారులు కొందరు పేరుకే హాజరవుతున్నారు. మరికొన్ని శాఖల అధికారులు తరచూ గైరు హాజరవుతున్నారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఇతర జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా తరచు వారు గైరు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతీ బాయ్ ఆర్డబ్ల్యూఎస్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మాత్రమే హాజరయ్యారు. అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా ఈ మేరకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. పలు రంగాల అధికారులు మీకోసం హాజరుకాకుండా కింది స్థాయి సిబ్బందిని నామమాత్రంగా పంపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.

పరీక్షలకు నలుగురు గైర్హాజరు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకిలో సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ సుధాకర్ రావు తెలిపారు. ఆరు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 1105 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 1101మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలో ప్రశాంతమైన వాతావరణం, పటిష్ట బందోబస్తు నడుమ సోమవారం పది పరీక్షలు ప్రారంభమయ్యాయి. కర్లపాలెంలోని ఎంవిరాజుపాలెం పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద కర్లపాలెం ఎస్సై రవీంద్ర బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు తగు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించేది లేదని,పరీక్షా కేంద్రంలోకి కూడా కేవలం విద్యార్థులను మాత్రమే అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రేమకు రూపం మదర్ థెరిస్సా

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని పమిడిపాడు గ్రామం ప్రగతి హైస్కూల్‌లో సోమవారం పాఠశాల యాజమాన్యం సంఘ సంస్కర్తలపై వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమాజంలో ఎంతో విలువైన సజీవమైన సేవలకు ఒక రూపం మదర్ థెరిస్సా అంటూ విద్యార్థులకు సంఘసంస్కర్తల సేవలు గురించి తెలియజేసేందుకు విద్యార్థులతో వేషధారణలతో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి గొప్పదనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరెస్సా పాత్ర గురించి తెలియజేస్తో ఐదవ తరగతి చదివే విద్యార్థిని పేరం సాత్విక అనే చిన్నారి వేషధారణ అందర్నీ ఆకట్టుకుంది. విద్యార్థులకు సంఘ సంస్కర్తలు గురించి తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల నిర్వహకులు వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్వేలను వేగవంతం చేయాలి : కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అంగన్ వాడి సిబ్బంది, ఏఎన్ఎంల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు.వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆయన ఆదేశించారు.పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని,ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అధికారులు ఇచ్చే నివేదికలను ఎంపీడీఓలు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలన్నారు.వాటి ఆధారంగా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.పింఛన్ పంపిణీలో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని తెలిసిన ఎడల వారిపై నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండలాలలో సచివాలయ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. హాజరు నమోదులో జిల్లా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు. ఏప్రిల్ మాసము నుండి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని ఆయన తెలిపారు. ఈ సర్వేను సోమవారం మొదలుపెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. గ్రామ సచివాలయము, వార్డు సచివాలయం సిబ్బంది చేసే సర్వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిబ్బంది సర్వేలను పూర్తి స్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకో వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ,బాపట్ల డిఎల్‌డిఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్‌డిఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ పై సోషల్ ఆడిట్

విశాలాంధ్ర – సంతనూతలపాడు : మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద వివిధ రంగాల్లో వెచ్చించిన 8 కోట్ల 16 లక్షల 53వేల 135 రూపాయలకు సంబంధించి పనుల రికార్డులు, పనులు నిర్వహణ గ్రామాల వారీగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సోషల్ ఆడిట్ బృందంతో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గ జాతీయ ఉపాధి హామీ పథకం ఏ.పీ డి పాలేటి వెంకటస్వామి ఎంపీడీవో డి సురేష్ బాబు పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టారు. మండలంలోని 18 గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ బృందం గ్రామాల వారిగా చేపట్టిన పనులను పరిశీలించి గ్రామ సభలలో వీటిపై సమీక్షిస్తారు. ఇందులో నాలుగు కోట్ల 34 లక్షల 43 వేల 147 రూపాయలను వివిధ పనుల నిమిత్తం ఉపాధి కూలీలకు వేతనాల కింద చెల్లించారు. మిగిలిన నిధులు గ్రామాల వారీగా పలు రంగాలలో అభ్యున్నతకు వెచ్చించారు. గ్రామాల వారిగా జరిగిన పనులకు సంబంధించి ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆయా రికార్డులను, పనులు జరిగిన ప్రదేశాలను సోషల్ ఆడిట్ బృందానికి తెలియజేయాలని ఏపిడి వెంకటస్వామి పేర్కొన్నారు. దీని పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, అధికారులను సస్పెండ్ కానున్నట్టు ఏపిడి వెంకటస్వామి ఈ సందర్భంగా హెచ్చరించారు. వర్క్ ఫైలు, ఎం బుక్, పంచాయతీ తీర్మానాలు, ఎస్టిమేట్లు, తప్పనిసరిగా ఉండాలని ఆయా రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవన్నారు. సోషల్ ఆడిట్ బృందానికి తప్పనిసరిగా సహకరించాలన్నారు. గ్రామాల వారి గా ఉపాధి హామీ పథకం సిబ్బంది సోషల్ ఆడిట్ బృందానికి సహకరించాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి సురేష్ బాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు. 17వ తేదీ నుండి 29వ తేదీ వరకు గ్రామాల్లో జరిగిన ఈ పనులకు సంబంధించి రికార్డులను చేసిన పనులను సోషల్ ఆడిట్ బృందానికి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తెలియజేసి చూపించాలని ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, మండల దూమా ఏపీవో వాసంతి, పి ఆర్.ఏ ఈ.వీరాంజనేయులు, ఎస్ ఆర్ పి మూర్తి, ఈ సి బసు, టి ఏ లు, ఎఫ్ఏ లు, సోషల్ ఆడిట్ బృందం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులపై సహృదయ భావనతో వ్యవహరించాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు.

సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం,గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్‌కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతూ తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చారు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు ఎంతో బాధతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు,భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీదారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీసాధనలో దిగ్విజయంగా ముగిసిన హెటిరో ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర – మార్కాపురం : స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రఖ్యాతి ఔషధ తయారీ సంస్థ హెటిరో ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు విజయవంతం అయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. పశ్చిమ ప్రకాశం, గుంటూరు, కందుకూరు, వినుకొండ ప్రాంతాలనుండి ఔత్సాహికులు హాజరైయ్యారని డాక్టర్ కె. మధుసూదన్ అన్నారు. కంపెనీ ప్రతినిధి కె. సమీర్ ఉద్యోగార్థులకు నేరుగా ముఖాముఖి నిర్వహించి 19 మందిని ఎంపిక చేశారని, వారు హైదరాబాద్ సనత నగర్ కార్యాలయానికి రావలసిన ఉంటుందని అన్నిరకాల శరీరక పరీక్షలు నిర్వహించిన తర్వాత నియామక పత్రాలు నేరుగా ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రాంగణ నియామకాల సమన్వయకర్త కె. పవన్ కుమార్ అన్నారు. హెటిరో ప్రతినిధి కె. సమీర్ మాట్లాడుతూ ఎంపికైనవారు కచ్చితంగా మూడు నుండి ఐదు సంవత్సరాలు సంస్థలో పని చేయడం ద్వారా మంచి జీతభత్యాలు పొందగలరని ఆ దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కె. పవన్ కుమార్ మాట్లాడుతూ కేవలం విద్యనేర్పడం మాత్రమే కాకుండా శ్రీసాధన కళాశాల ఉపాధి మార్గాలను అన్వేషించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుండి ఉపాధి రంగంలో స్థిరపడే విధానం దిశగా పాఠ్యాంశాల బోధన ఉంటుందని విద్యార్థులు కూడా ప్రయోగాత్మక విధానంలోనే డిగ్రీ విద్యను అభ్యసిస్తారని తెలిపారు. రసాయన శాస్త్ర ఉపన్యాసకులు కె. సాయి హాజరైన ప్రతి ఒక్కరికి ఔషధ తయారీ సంస్థలో ఉద్యోగులుగా సుదీర్ఘకాలం ఎలా పని చేయాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ సి. శ్రీధర్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్. శేషుకుమార్, కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కె.పవన్ కుమార్ రసాయనశాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె.సాయి, కళాశాల అకడెమిక్ ఇన్చార్జ్ చార్టర్ పి.ఆర్.కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజగోపురం, ప్రతిష్టా మహోత్సవం

విశాలాంధ్ర – యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో శ్రీత్రిపుర సుందరి సమేత,త్రిపురాంతక స్వామి,శ్రీ భద్రకాళి సమేత,వీరభద్ర స్వామి ఆలయంలో రాజగోపురం పంచ విమాన శిఖరం ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. దాతలు రాటకొండ హనుమంతురావు రాటకొండ కోటేశ్వరరావులు రూ.25 లక్షల సొంత నిధులతో నిర్మించిన, శ్రీరాజగోపురం,పంచ విమాన శిఖరం, చాతలు నిర్మించారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గత మూడు రోజుల నుండి హోమాలు, కుంభాభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు గ్రామాల నుండి భక్తులు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. పరిసర గ్రామ ప్రజలు ప్రతిష్టా కార్యక్రమంలో వివిధ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాటకొండ వరదబాబు, వంకాయలపాటి సుబ్బారావు, ఈరపనేని వాసు, దరువురి వీరయ్య చౌదరి,గుమ్మడి సుధీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర – కర్లపాలెం : మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు పగడ్బందీగా ప్రారంభమయ్యాయి. కర్లపాలెం మండలం నుంచి మొత్తం 446 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 14 మంది సోమవారం జరిగిన పరీక్షకు గైరహాజరైనట్లు ఎంఈఓ మనోరంజని తెలిపారు.ప్రైవేటు వ్యక్తులు ఎవరు పరీక్ష హాల్లోకి వెళ్ళకుండా గేట్ల వద్ద హాల్ టికెట్‌ను తనిఖీ చేసి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి పంపించారు.మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.మండల పరిధిలోని చింతాయపాలెం ఎం.వి.రాజుపాలెం,యాజలి పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించారు.

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి



విశాలాంధ్ర–వెలిగండ్ల : మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టిడిపి మండల నాయకులు శ్యామల కాశిరెడ్డి పరిషత్ అబి, వృద్ధి అధికారి షేక్ మహ బూబ్ బాషాని కోరారు. సోమవారం టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామి కవేత్త , కనిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మండల టీడీపీ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషాతో చర్చించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే వేగేశన అభినందనలు

విశాలాంధ్ర – బాపట్ల : పులివెందులలో 34వ అంతర్జాతీయ జిల్లాల కబడ్డీ పోటీలలో ఈనెల 14,15,16 తేదీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాల టీం మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వారిని అభినందించారు.

స్మార్ట్ జెన్ స్కూల్ విద్యార్థులకు అమరావతి కప్ ఫస్ట్ ప్రైజ్

విశాలాంధ్ర – సింగరాయకొండ : విజయవాడలో నేషనల్ మార్షియల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కరాటే,కుంగ్ ఫూ, తైక్వాండో ఆధ్వర్యంలో ఈ నెల 16 న జరిగిన పోటీలలో సింగరాయకొండ మండల పరిధిలోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు దక్ష్, శ్రేయన్ లకు అమరావతి కప్ ఫస్ట్ ప్రైజ్ సాధించినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన దక్ష్, శ్రేయన్ ల అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దక్ష్ కేవలం కరాటేలోనే కాకుండా, స్కేటింగ్‌లో కూడా బాగా రాణిస్తున్నాడని, అంతేకాకుండా విద్యలో కూడా తను బాగా రాణిస్తూ ఆల్ రౌండ్ ఫెర్ఫార్మెన్స్ ప్రదర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలకు పది నామినేషన్లు

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల 26వ తేదీన జరగనున్న రేపల్లె బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 25-26 సంవత్సరానికి సోమవారం 10మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి న్యాయవాది జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ప్రెసిడెంట్ పదవికి ఏ.కొండలరావు,జీవి గిరిధర్, ఉపాధ్యక్ష పదవికి వై.సాంబశివరావు, వాకావెంకట శివరామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా పెద్దపల్లి జాన్ హానోక్,టీవీస్ దీనరాజు,కోశాధికారిగా ఆళ్ల సూరిబాబు, కార్యవర్గ సభ్యులుగా వై.ధర్మతేజ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సభ్యులుగా సిహెచ్ కోటేశ్వరరావు,పిజె ప్రకాష్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈనెల 18 తేదీ మంగళవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు గడువు ఉందని ఆయన తెలిపారు.

తహశీల్దార్ సలీమాకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల తహశీల్దార్ సలీమాను జిల్లా కలెక్టర్ వెంకటమురళి అభి నందించారు. 50 మంది సభ్యులను రెడ్ క్రాస్ సొసైటీలోకి శాశ్వత సభ్యులుగా చేర్పించిన నేపథ్యంలో బాపట్ల తహసిల్దార్ సలీమాను జిల్లా కలెక్టర్ వెంకట మురళి సోమవారం కలెక్టరేట్లో అభినందిం చారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - మార్టూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన లభించింది.ఈ జాబ్ ఫెయిర్‌కు 220 మంది యువతీ యువకులు హాజరు కాగా 55 మంది సెలక్ట్ అయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వర రావు పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ,యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి,దానికి అనుసంధానంగా మరో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో యువతకు రానున్న మంచి భవిష్యత్తు ఉందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌కో కార్తీక్,బెజ్జం అఖిల్,మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వర రావు, శ్రీనివాసరావు, ఆదుసుమల్లి శ్రీను,సీతారామయ్య,శ్రీనులు పాల్గొన్నారు.

రైతులు కందులను విక్రయించుకోండి

విశాలాంధ్ర- వెలిగండ్ల : ప్రభుత్వం రైతుల కోసం కంది లను విక్రయించే కేంద్రాన్ని వెలిగండ్లలో ప్రారంభించారని. కందులు పండించిన రైతులు ఈ కేంద్రం ద్వారా అమ్ముకాలు జరు పుకోవచ్చని కనిగిరి నియోజక వర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొలి కందుల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సంచాలకులు ఇ.వి రమణ వ్యవసాయ అధికారి రంగా కృష్ణ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు లు ప్రైవేట్ వ్యక్తులకు కందులను విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణ యించిన ధర ద్వారా రైతులు తమ పండించిన కందులను ఈ కేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చని, ప్రభుత్వం ధర రూ.7550గా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, యేరువ చెంచి రెడ్డి, వెన్న రమణా రెడ్డి, సోము చౌదారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, గంజి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సీఎంతో జిల్లా కలెక్టర్ల రెండో సమీక్షలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రామాణికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చురుకుగా పనిచేస్తుందని ఆ దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. విద్యాశాఖ,రోడ్లు భవనాలు, ఐటిఐ, మహిళా శిశు, సంక్షేమ శాఖ, మునిసిపాలిటీలలో చెత్త నిర్వహణ,వైద్య విధాన పరిషత్ శాఖలు పనితీరు సరిగా లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సంబంధిత శాఖలు వెనుకబాటుపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని ఆయన సూచించారు. లోపాలను సవరించుకుంటూ అధికారులు ముందుకు సాగాలని మార్గ నిర్దేశం చేశారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, ఆక్వా అనుబంధ రంగాలలో ఉత్పత్తులు, ఆదా యం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలె క్టర్ వెంకట మురళి చెప్పారు. సూక్ష్మ బిందు సేద్యంలో 71శాతం పురోగతిని అధిగమించాల న్నారు. ఆక్వాపార్క్ నిర్మాణంపై ప్రభుత్వానికి నివే దిక పంపాలన్నారు. హ్యాచరీలు, రొయ్యల ప్రాసె సింగ్ యూనిట్ల నుంచి రసాయనాల ఉద్గారాలు, వ్యర్థాలు,వ్యర్థనీటి విడుదలలో నిబంధనలు పాట స్తున్నారా లేదా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇందుకోసం వివిధ శాఖల అధికారులను కమిటీగా నియమిస్తా మన్నారు. రానున్న ఏడాదిలో 200 ఎకరాలలో మడ అడవులు అభివృద్ధి లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు, అవినీతికి తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూర్య ఘర్ పథకం కింద 53,105 దరఖాస్తులు రాగా తక్షణమే యూనిట్లను తక్షణమే స్థాపించా లన్నారు. కళాశాలలు,పాఠశాలల్లో ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఏరియా వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.ప్రతి ఇంటి నుంచే తడి పొడి చెత్త వేరు పరచడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు.కుక్కల ఉత్పత్తిని నియంత్రిం చేలా వ్యాక్సినేషన్ ప్రక్రియ సమర్థంగా చేపట్టాల న్నారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయా లపై ఉక్కు పాదం వేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయని, సమగ్ర విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏపి ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ వైద్యశాలల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారని ఏ.పి.ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి బదుగు రాజు తెలిపారు. సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందిని ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మారుస్తూ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి అందజేసిన వినతి పత్రంలో తెలిపారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 17సంవత్సరాలుగా డాక్టర్ ఎన్టిఆర్ వైద్య సేవా పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ లెవల్ సిబ్బందికి మిని మమ్ స్కేల్ కేడర్, ఉద్యోగ భద్రత అమలు కాలేదన్నారు. ఈ విషయమై అధికారులను చాలాసార్లు కలిశామని ఇప్పటి వరకు ఏమిలేదన్నారు. ఈ నెల మార్చి 10,17,24 తేదీలలో శాంతి యుత నిరసన తెలియజేయాలని కార్యాచరణ రూపొందించుకున్నామన్నారు. ఈ నెల 10వ తేదీన చేయవలసిన కార్యక్రమాన్ని ట్రస్టు సిఇఓ పిలుపుమేరకు వాయిదా వేసి 12న చర్చల్లో సి.ఇ.ఓ త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారన్నారు. సి.ఇ.ఓ మా సమస్యలపై ఎటువంటి నిర్ణయము తెలుపని కారణంగా 17న శాంతియుత నిరసన తెలియజేస్తూ విధుల నుంచి బహిష్కరిస్తున్నామన్నారు. నాగిరెడ్డి మాట్లాడుతూ తమ ప్రధాన అజెండా ను తెలియజేశారు. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ సిబ్బంది17 సంవత్సరాల సర్వీసుని పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ సిబ్బంది అందరినీ ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ, వైద్య మిత్రాలకు డి.పి.ఓ.కేడర్, ఆఫీస్ అసోసియేట్, టీమ్ లీడర్స్ సమాన అర్హతకలిగిన కేడర్, జిల్లా మేనేజర్లకు డి.వై.ఇ.ఓ. కేడర్ అమలు చేసి కనీత వేతనం ఇవ్వాలన్నారు. డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియో. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ కల్పించాలన్నారు. డాక్టర్ ఎన్.టి.ఆర్. సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని కోరుచున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో సోమవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటిం చారు. జిబిసి రోడ్డులో పారిశుద్ధ్య పనితీరును పరిశీలించారు. పారిశుధ్య మెరుగుదలకు తీసుకోవలసిన చర్యల గురించి శాని టరీ ఇన్స్పెక్ట ర్లకు కొన్ని సూచనలు చేశారు. దిగువ ప్రాంతాలకు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా తప్పక నీటి సరఫరా చేయాలన్నారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాల న్నారు. 5వసచివాలయ పరిధిలోని యాద వపాలెంలో ప్రత్యేక పారిశుధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున వార్డులలో ప్రతి రోజు ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాల న్నారు. ఈ పర్యటనలో వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ సాయం

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలోని బెడుసుపల్లి గ్రామానికి చెందిన దమ్ము అల్లూరయ్య అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం మృతి చెం దారు. వీరి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అల్లూ రయ్యకు కర్మకాండల ఖర్చు ఐదువేల రూపాయలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ సభ్యులు లోక్కు శరత్ బాబు, కారుమంచి చిన్న పీరయ్య దమ్ము రమణయ్య తదితరులు పాల్గొన్నారు.